
రంజాన్ వేళలు
ఇఫ్తార్ : బుధవారం సా : 6.33 గం.
సహర్ : గురువారం ఉ: 4:58 గం.




బొప్పాపూర్‌లో నేలరాలిన మామిడికాయలు

అతలాకుతలం

బీభత్సం సృష్టించిన వడగళ్లు, ఈదురుగాలులు - అకాల వర్షంతో ఆగమైన రైతులు

అకాల వర్షం.. రైతన్నలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. సిద్దిపేట జిల్లాలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో పాటు జోరుగా వర్షం కురిసింది. ఆ వెంటనే వడగళ్లు పండడంతో కాసేపు జనజీవనం అతలాకుతలమైంది. సిద్దిపేట పట్టణంలో పది నిమిషాల వ్యవధిలో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. 30కి పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. రహదారులపై వరద నీరు పోటెత్తింది. సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, తొగుట, చిన్నకోడూరు, నంగునూరు, రాయపోల్, గజ్వేల్, కోహెడ, దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లో వడగళ్ల వర్షం కురవడంతో వరి, మామిడి తోటలకు నష్టం వాటిల్లింది.


సిద్దిపేటలోని హౌసింగ్ బోర్డు వద్ద బైక్‌పై కూలిన చెట్టు

- పలుచోట్ల ధ్వంసమైన తోటలు, పొలాలు
- నేలకూలిన ఇండ్లు, తెగిన విద్యుత్ తీగలు
- రహదారులపై విరిగిపడిన చెట్లు
- విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం
- కొల్గూరులో చెట్టు కూలి విద్యార్థి మృతి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, మార్చి 19: యాసంగి పంట సాగుచేస్తున్న రైతులను వడగళ్లు యేటా వెంటాడుతూనే ఉన్నాయి. ఐదేళ్లలో ఈ పరిస్థితులను కాస్త అధిగమించినప్పటికీ గతేడాది కూడా ఇదే విధమైన నష్టం వాటిల్లింది. దిగుబడికి సిద్ధంగా ఉన్న మామిడి తోటలపైనా వడగళ్ల ప్రభావం పడింది. ఈదురుగాలులకు మామిడికాయలు నేలరాలాయి. అయితే పంటలు, తోటలకు జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


విద్యుత్ సరఫరాలో అంతరాయం

అకాల వర్షానికి గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులకు చెట్లు విరిగి స్తంభాలపై పడ్డాయి. వీటిని పునరుద్ధరించే వరకు ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. ధ్వంసమైన ఇళ్లకు సంబంధించి నష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరారు. రెవెన్యూ అధికారులు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.


చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌లో కురిసిన వడగళ్లు

ఢిల్లీ నుంచి హరీశ్ టెలీకాన్ఫరెన్స్

వడగళ్ల బీభత్సం గురించి తెలిసిన వెంటనే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హుటాహుటిన జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. ఆ వెంటనే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలిచ్చారు. వెంటనే ప్రజల్లోకి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని, రైతులకు ధైర్యం చెప్పాలని కోరారు. నష్టపోయిన బాధితుల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం నియోజకవర్గంలో జరిగిన నష్టం గురించి ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.


లింగారెడ్డిపల్లిలో ధ్వంసమైన ఇంటి పైకప్పు


దుబ్బాకలో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

దుబ్బాక నియోజకవర్గంలో..

దుబ్బాక/మిరుదొడ్డి/అక్బర్‌పేట-భూంపల్లి: దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట- భూంపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. దుబ్బాక మండలంలో సుమారు 40 ఎకరాల మామిడి తోట, వంద ఎకరాల వరి, మొక్కజొన్న 60 ఎకరాల వరకు దెబ్బతిన్నది. ఆకారం శివారులో బొప్పాపూర్ గ్రామానికి చెందిన నర్సింగరావుకు చెందిన సుమారు 25 ఎకరాల మామిడితోట పూర్తిగా దెబ్బతిన్నది. దుబ్బాక, చెల్లాపూర్, మల్లాయపల్లిలో సుమారు 20 ఎకరాల మామిడి తోటలో కాయలు పూర్తిగా రాలిపోయాయి. అక్బర్‌పేట, భూం పల్లి, పోతరెడ్డిపేట, తాళ్లపల్లి, నగరం, రామేశ్వరంపల్లి, చిన్ననిజాంపేట, కూడవెల్లి గ్రామాలలో 45 ఎకరాల్లో వరి, 25 ఎకరాల మామిడి తోట, 52 ఎకరాల మొక్కజొన్న పూర్తిగా దెబ్బతిన్నది. మంగళవారం ఉదయం దుబ్బాక వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్, ఏఈవోలు, రైతులు వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నాలుగురోజులు గడిస్తే కానీ నష్టాన్ని అంచనా వేయలేమని అధికారులు చెబుతున్నారు.

ప్రజలు ఇబ్బందులు పడొద్దు : మంత్రి పొన్నం

హుస్నాబాద్, మార్చి 19 : అకాల వడగళ్ల వర్షంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వర్షానికి సిద్దిపేటలో చెట్లు కూలి, విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోయి కరెంటు సరఫరా నిలిచిపోవడంతో కలెక్టర్ మనుచౌదరితో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, పడిపోయిన చెట్లను తొలగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.


సిద్దిపేటలో కూలిన విద్యుత్ స్తంభం




చిన్నకోడూరు మార్కెట్‌లో తడిసిన పొద్దు తిరుగుడు గింజలు

చెట్టు కూలి పదో తరగతి విద్యార్థి మృతి



గజ్వేల్, మార్చి 19: గజ్వేల్ మండలం కొల్గూరులో విషాదం నెలకొన్నది. కొల్గూరు గ్రామానికి చెందిన మన్నె సత్తయ్య-రేణుక దంపతుల చిన్న కుమారుడు మన్నె వెంకటేశ్(16) పదో తరగతి పరీక్షలు రాస్తున్నాడు. మంగళవారం పరీక్ష రాసిన అనంతరం పొలానికి వెళ్లాడు. పశువులను ఇంటికి తోలుకొస్తుండగా మార్గమధ్యంలో గాలివాన బీభత్సానికి చెట్టు కూలి వెంకటేశ్ పై పడింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు. కొడుకు మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ టి.సైదా తెలిపారు.


వెంకటేశ్ (ఫైల్)

కార్ చిచ్చు

- డైలమాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- పార్టీ మారక తప్పదా!
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లలో చర్చ
- మంత్రిని కలిసేందుకు యత్నం



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, మార్చి 19 : మాజీ ముఖ్యమంత్రి సొంత జిల్లాగా చెప్పుకునే.. ఉమ్మడి మెదక్ జిల్లా 'కారు'లో చిచ్చు రగులుకుంది. గులాబీ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి అభినందించిన విషయం తెలిసిందే. అనంతరం ఆ నలుగురు ఎంతగా వివరణ ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో చర్చ జరుగుతూనే ఉన్నది. సీఎం కలిసిన ఎమ్మెల్యేలు ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నప్పటికీ.. వారు ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి కనిపిస్తున్నది. రాజకీయాలతో పాటు వ్యాపారాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సమస్యల నుంచి బయటపడడానికి పార్టీ మార్పే పరిష్కారంగా కనిపిస్తున్నా.. నిర్ణయం తీసుకోవడంలో వెనకాముందవుతున్నట్లు తెలుస్తున్నది.

అయోమయం..

బీఆర్ఎస్‌కు చెందిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరిస్థితి అయోమయంగా మారింది. ముచ్చటగా మూడోసారి గెలుపొందిన ఆయన ఇంతకాలం బీఆర్ఎస్ పాలనలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలున్నాయి. నియోజకవర్గంలో మహిపాల్‌రెడ్డి ఎంత చెబితే అంత అన్నవిధంగా సాగింది. అనుహ్యంగా ప్రభుత్వం మారడంతో ఆయనను సమస్యలు చుట్టుముడుతున్నాయి. అక్రమ మైనింగ్‌పై కేసు నమోదు చేసి ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన రిమాండ్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మెడపై కత్తి పెట్టి పార్టీ మారమంటే మారుతామా? అని వాఖ్యానించడం చర్చకు తావిస్తున్నది. అరెస్ట్ చేసి ఐదారు రోజులవుతున్నా మధుసూదన్‌రెడ్డికి బెయిల్ రాలేదు. కారణాలు ఏమైనప్పటికీ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ సందర్భంగా పార్టీ పిలుపుమేరకు జరిగిన ఆందోళనల్లోనూ మహిపాల్‌రెడ్డి పాల్గొనలేదు. అనారోగ్యం వల్లే ఆందోళనలో పాల్గొనలేదని వివరించినా.. అదే రోజు సాయంత్రం జిన్నారం మండలం మదారంలో ఇళ్లు కోల్పోయిన బాధితులను పరామర్శించడం చర్చకు తావిస్తున్నది.


సీఎంను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు (ఫైల్)

మంత్రి అపాయింట్‌మెంట్ కోరి..

ఇటువంటి పరిస్థితుల్లో ముందుకు వెళ్లడం ఎలాగో తెలియని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మంగళవారం సంగారెడ్డిలో మంత్రి దామోదర్ రాజనర్సింహను కలవడానికి అపాయింట్‌మెంట్ తీసుకున్నా.. మీడియా ఉండడంతో విరమించుకున్నారు. మంత్రిని కలవడం కోసం మహిపాల్‌రెడ్డి మంగళవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అక్కడికే జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు కూడా చేరుకున్నారు. తొలుత ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రి దామోదర్ రాజనర్సింహను కలవాలని భావించినట్టు తెలిసింది. అయితే, మంత్రి నివాసం వద్ద మీడియా ప్రతినిధులు ఉన్నట్టు తెలియడంతో ప్రయత్నం విరమించుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మంత్రి దామోదర్‌ను కలిసే ప్రతిపాదనను విరమించుకోవాలని చింతా ప్రభాకర్, మాణిక్‌రావులు.. మహిపాల్‌రెడ్డికి నచ్చజెప్పినట్టు తెలిసింది.

ఆ ఇద్దరిదీ అదే దారి

ఇక ఉమ్మడి జిల్లాలోని మరో ఇద్దరు ఎమ్మెల్యేల పరిస్థితీ అలాగే ఉంది. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారంలో ఉన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ దృష్టి సారించినట్లు తెలిసింది. ఆయన ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం గురించి వివరాలను అధికార పార్టీ నాయకులు సేకరిస్తున్నట్లు సమాచారం. కాగా, నర్సాపూర్ ఎమ్మెల్యే వి.సునితారెడ్డి నియోజకవర్గంలో ప్రొటోకాల్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొనడం, అధికారులు కూడా వారు చెప్పినట్టే వినడం ఎమ్మెల్యే సునితారెడ్డికి చికాకు కలిగిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతున్నది. వీరి నిర్ణయం పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఉంటుందా? తర్వాత ఉంటుందా? అనే ఆసక్తి నెలకొన్నది.

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

- కాంగ్రెస్ గేట్ల సంగతి పక్కనబెట్టి హామీల గేట్లు తెరవండి
- జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు



జహీరాబాద్, మార్చి 20: తనతో పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న అపోహలను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తిప్పికొట్టారు. తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని, పార్టీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే కొనసాగుతానని చెప్పారు. తనపై చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్న వారెవరైనా రాజీనామా చేయకుండా పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇప్పుడు గేట్లు తెరుస్తామని వ్యాఖ్యానించడం ఏమిటని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ గేట్ల సంగతి పక్కనబెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసే గేట్లు తెరవాలని పేర్కొన్నారు.

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి
- సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలి : సీపీ అనురాధ

సిద్దిపేట క్రైం, మార్చి 19 : ముందస్తు ప్రణాళికతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని సీపీ అనురాధ పోలీస్ అధికారులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీపీ పోలీస్ అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఎన్నికల విధులు, విధానాలు, బందోబస్తు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సీపీ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని సీపీ పేర్కొన్నారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారంపై నిఘా ఉంచాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో లేదో తనిఖీ చేయాలని, పనిచేయని కెమెరాలను రిపేర్ చేయించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని చెప్పారు. అలాగే సోషల్ మీడియా పోస్టులపైనా నిఘా ఉంచాలని సీపీ అనురాధ పేర్కొన్నారు. 2023లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అంకితభావంతో విధులు నిర్వహించిన పోలీసులకు, సిబ్బందికి సీపీ సేవా పతకాలను అందించి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, సుమన్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ గురుస్వామి, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అనురాధ

మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.45 లక్షలు



కొమురవెల్లి, మార్చి 19: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ బుకింగ్ ఆదాయం రూ.45,62,032 సమకూరినట్లు ఆలయ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. 9వ వారం సందర్భంగా బోనాలు, పట్నాలు, ప్రసాదాల విక్రయం, వీఐపీ, వీవీఐపీ దర్శనాలు, కల్యాణం, అర్చన, అభిషేకం ద్వారా 16న రూ.4,18,673, 17న రూ.37,47,172, 18న రూ.3,96,187 ఆదాయం సమకూరింది.

ఆన్‌లైన్ గేమ్స్ కోసం అప్పులు

- ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ఎలక్ట్రిక్ బైక్‌లో మంటలు

- మంటలను అదుపు చేసిన పోలీసులు

7లో..

మల్లన్న ఆలయంలో యూపీఐ సేవలు అనుమతించండి

- భక్తుల నుంచి విజ్ఞప్తులు



కొమురవెల్లి, మార్చి 19 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ఆర్జిత సేవలను ఆన్‌లైన్ చేసిన నేపథ్యంలో ఆలయంలోనూ యూపీఐ సేవలకు అనుమతి ఇవ్వాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఎక్కడైనా నగదును వాడడం తక్కువైంది. ఆన్‌లైన్ పేమెంట్స్, యూపీఐ పే యాప్‌ల ద్వారా లావాదేవీలు జరుపుతున్నారు. మల్లన్న ఆలయంలో ఎక్కడ ఏ అవసరానికైనా నగదు లావాదేవీలు తప్పడం లేదు. దీనికి తోడు ఆలయం వద్ద ఏటీఎంలు అందుబాటులో లేక నగదు కోసం జాతర సమయాల్లో భక్తులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న కొందరు వ్యాపారుల చేతివాటం చూపెడుతున్నారు. రూ.100 నగదు కావాలంటే రూ.10 నుంచి రూ.20 కమిషన్ వసూలు చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో భక్తులు దీనికి తలొగ్గుతున్నారు. ఆలయంలో లడ్డు ప్రసాదాల కౌంటర్ వీఐపీ దర్శన టికెట్లు, స్వామి వారి సేవా టికెట్లు, ఆలయ గదుల కేటాయింపు కౌంటర్ల వద్ద స్కానర్లు ఏర్పాటు చేస్తే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని మల్లన్న భక్తులు భావిస్తున్నారు.

నగదు బదిలీ సౌకర్యం కల్పించాలి



మల్లన్న ఆలయంలో బోనాలు, పట్నాలు, లడ్డు ప్రసాదాల వద్ద ఫోన్ పే, గూగుల్ పే లాంటి నగదు బదిలీ సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది. ఆలయం వద్ద ఏటీఎం సౌకర్యం లేదు. నగదు కోసం ఎక్కడైనా ప్రయత్నిస్తే కమీషన్ అడుగుతున్నారు. నగదు చెల్లించి కల్యాణం, అభిషేకం మొక్కు తీర్చుకున్నాను. వచ్చే ఏడాది టీయాప్ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుంటాను.

\- రామకృష్ణారెడ్డి, భక్తుడు

అనుమతి కోరుతాం



ఆలయంలో పలు విభాగాల వద్ద స్కానర్లు ఏర్పాటు చేయాలని భక్తుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. యూపీఐ పేమెంట్ స్కానర్లు ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతికి ప్రపోజల్ పంపుతాం. ఆర్డర్ వచ్చిన వెంటనే ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం టీ యాప్ ఆన్‌లైన్‌లో ఉన్న సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి.

\- బాలాజీ శర్మ, ఆలయ ఈవో

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కొల్చారంలో 'రైతునేస్తం'పై వీడియో కాన్ఫరెన్స్



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొల్చారం, మార్చి 19: కొల్చారం రైతువేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్ రైతులకు పలు సూచనలు ఇచ్చారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులను వివరించారు. వేసవిలో వివిధ కూరగాయ పంటల్లో వాడే పురుగు మందుల వివరాల గురించి ఎంటమాలజీ సైంటిస్టు డాక్టర్ కె.కవిత రైతులకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మండల వ్యవసాయాధికారి శ్వేతకుమారి, ఏఈవోలు అంబిక, వినీతభవాని పలువురు ఏఈవోలు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసమే షీటీమ్ బృందాలు: అదనపు ఎస్పీ



జిల్లా షీటీమ్ బృందంతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, మార్చి 19: బాలికలు, మహిళ రక్షణ కోసమే షీటీమ్ బృందాలు పనిచేస్తాయని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా షీటీమ్ బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, ఈతల వల్ల జరిగే ప్రమాదాలు, మూఢ నమ్మకాలు, చిన్నారులపై జరిగే నేరాలు వంటి విషయాలను షీటీమ్ బృందానికి వివరించారు. ఆకతాయిల నుంచి మహిళలకు ఇబ్బందులు ఎదురైతే వెంటనే 8712657963 నెంబరుకు ఫోన్ లేదా, వాట్సాప్‌లో మెసేజ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే షీటీమ్ పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని పేర్కొన్నారు.

దెగుల్‌వాడి వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు



అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

కంగ్టి, మార్చి 19: జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కంగ్టి మండల పరిధిలోని దెగుల్‌వాడి గ్రామం వద్ద పోలీసులు అంతర్రాష్ట్ర చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కర్ణాటక, మహారాష్ట్రకు చేరువగా ఉన్న ఈ ప్రాంతం నుంచి డబ్బు, మద్యం, అక్రమ రవాణా జరగకుండా అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. కంగ్టి సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ విశ్వజన్ ఏర్పాట్లను పరిశీలించారు. చెక్ పోస్టు మీదుగా వచ్చి పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం 8.00, 11.00
సప్తగిరి 70 11.00, 2.00, 6.00, 9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
VAISHNAVI ARTS 8801447725

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



DISTRIBUTION BY PVR INOX PICTURES

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am
NTR CINEMAS 9030161717

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం




సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 6.00, 9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
BHUVANESHWARI PICTURES

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
కళారత్న మూవీస్ 7815971127 / 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45pm
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00, 2.00, 6.00, 9.00
TIGER HILLS PRODUCATION 9989522999




వెంకటాపూర్ శివారులో అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్న దృశ్యం



మైనింగ్ అధికారులు జారీచేసిన తప్పుల తడకగా ఉన్న అనుమతి పత్రం

అసైన్డ్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు

- తప్పుల తడకగా అనుమతుల జారీ
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మట్టి మాఫియా
- ధ్వంసమవుతున్న చెట్లు, పట్టించుకోని అధికారులు

కొల్చారం, మార్చి 19: మెదక్ జిల్లా కొల్చారం మండలం దేవుని వెంకటాపూర్‌లోని అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ మట్టిని పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లి శివారు ప్రాంతమైన టేకులగడ్డ వరకు టిప్పర్లలో తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఓ పక్క అక్రమ మట్టి తవ్వకాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ.. మరోపక్క ఇళ్ల నిర్మించుకునే వారికి పట్టా భూముల నుంచి మట్టిని తరలించేందుకు మార్గదర్శకాలు జారీచేసింది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది అసైన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోగా.. మైనింగ్ అధికారులు అందినకాడికి దండుకుని అడ్డగోలుగా అనుమతులు ఇచ్చారు.

వివరాలు లేని అనుమతి పత్రం

అధికారులు జారీచేసిన అనుమతి పత్రంలో సంబంధిత సర్వే మ్యాపు, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు మట్టి తరలిస్తున్నారు.. వాహనాల నెంబర్లు, ఏ సమయం నుంచి ఏ సమయం వరకు మట్టిని తరలించవచ్చనే వివరాలు ఉండాలి. ఇవేమీ లేకుండానే ఇష్టారీతిన అనుమతులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తున్నది. కొల్చారం మండలం దేవుని వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నెంబరు 30బై 29 అసైన్డ్ భూమిలో మట్టి తవ్వకునేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. కానీ ఎక్కడి వరకు రవాణాకు అనుమతులు ఇచ్చారో పేర్కొనలేదు. 1000 మెట్రిక్ టన్నుల మట్టికి రూ.20 వేలు మాత్రం కట్టించుకున్నారు. అనుమతి ప్రకారం మట్టిని ఇళ్ల నిర్మాణాలకు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా వెంచర్లకు మట్టిని సరఫరా చేసేందుకు అనుమతులు ఇవ్వడం వెనక మతలబు ఏంటోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నేలవాలుతున్న పచ్చని చెట్లు

ప్రభుత్వం అసైన్డ్ భూముల నుంచి మట్టిని తరలించేందుకు అనుమతి ఇవ్వడంతో వాటి పరిసరాల్లో ఉన్న పచ్చని చెట్లు ధ్వంసమవుతున్నాయి. వానాకాలంలో హరితహారం కింద నాటిన మొక్కలు కూడా మట్టి మాఫియా చేతుల్లో నేలవాలుతున్నాయి. మట్టి అక్రమ రవాణాపై పోలీస్, రెవెన్యూ అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గత శనివారం టాస్క్‌ఫోర్స్ అధికారులు మధ్యాహ్నం 1 గంటలకు వచ్చి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను ఆపారు. మెదక్ నుంచి వచ్చిన టిప్పర్ యజమానులు టాస్క్‌ఫోర్స్ అధికారులతో మంతనాలు జరిపి, ముడుపులు అప్పజెప్పి టిప్పర్లను అక్కడి నుంచి వెళ్లేలా చేసుకున్నారు. దీంతో టాస్క్‌ఫోర్స్ అధికారుల తీరుపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆన్‌లైన్ గేమ్స్ కోసం అప్పులు.. ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



పవన్‌కళ్యాణ్ (ఫైల్)

కొండపాక, మార్చి 19: ఆన్‌లైన్ గేమ్స్ కోసం చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేటలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణానికి చెందిన మద్దెల పవన్‌కళ్యాణ్(26) జగదేవ్‌పూర్‌లో ఉన్న ఎంఎస్ఎన్ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 16న డ్యూటీకి వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబీకులు ఫోన్‌చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. బంధువుల వద్ద, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం తెల్లవారుజామున కొండపాక మండలం వేలికట్ట గ్రామ శివారులోని బాలాజీ కాటన్ మిల్లు సమీపంలో రైల్వేట్రాక్ వద్ద ఉరేసుకుని విగత జీవిగా పవన్‌కళ్యాణ్ కనిపించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడిన పవన్‌కళ్యాణ్ అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబీకులు తెలిపారు. తండ్రి పరమేష్ ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరిశ్రమలో ప్రమాదం, కార్మికుడి మృతి



గోపాల్ మృతదేహం

పటాన్‌చెరు రూరల్, మార్చి 19: పాశమైలారం పారిశ్రామికవాడల్లోని ఐటీడబ్ల్యూ సిగ్నోడ్ పరిశ్రమలో మంగళవారం జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతిచెందాడు. బీడీఎల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తంగి గ్రామానికి చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు గోపాల్(40) విధి నిర్వహణలో ఉండగా.. పరిశ్రమలో ఆకస్మికంగా గోడ కూలింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల పేరు చెప్పి దారి దోపిడీ

● దంపతులను బెదిరించి బంగారం చోరీ

సంగారెడ్డి క్రైమ్, మార్చి 19: పోలీసులమని చెప్పి దారి దోపిడీకి పాల్పడిన సంఘటన సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... పుల్కల్ మండలం చక్రియాల్ గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి తన భార్య విజయతో కలిసి సంగారెడ్డి నుంచి చక్రియాల్‌కు మంగళవారం మధ్యాహ్నం బైక్‌పై వెళ్తున్నాడు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామ శివారులోకి రాగానే రెండు బైక్‌లపై వచ్చిన నలుగురు వ్యక్తులు వారిని అడ్డగించారు. తాము పోలీసులమని వాహనాన్ని ఆపితే ఎందుకు ఆపడం లేదంటూ బెదిరించారు. అంతటితో ఆగకుండా తమ వద్ద ఉన్న కత్తిని చూపించి దంపతులను బెదిరించి విజయ మెడలో ఉన్న బంగారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల నల్లపూసల దండ ఇచ్చింది. పుస్తెలతాడు కూడా ఇవ్వాలని బెదిరించగా అది రోల్డ్‌గోల్డ్ అని చెప్పడంతో వదిలేశారు. అనంతరం దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. దుండగులు హిందీ, తెలుగు భాషలో మాట్లాడారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సంగారెడ్డి రూరల్ పోలీసులు తెలిపారు.

ఎలక్ట్రిక్ బైక్‌లో మంటలు



దగ్ధమవుతున్న ఎలక్ట్రికల్ వాహనం

సిద్దిపేట క్రైం, మార్చి 19: సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్ వద్ద మంగళవారం ఓ ఎలక్ట్రిక్ బైక్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. పట్టణానికి చెందిన నరేంద్ర తన ఎలక్ట్రిక్ బైక్‌పై పని నిమిత్తం బస్టాండ్ వద్దకు వచ్చి పార్కు చేశాడు. ఇంతలో బైక్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి పొగ వ్యాపించింది. అదే సమయంలో బస్టాండ్ వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏఎస్ఐ ఉమేష్, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్యగౌడ్, కానిస్టేబుల్ మహేష్, శ్రీనివాస్, అఖిల్, హోంగార్డు షాకీర్ వెంటనే నీటితో మంటలను ఆర్పేశారు. వేసవికాలంలో ఎలక్ట్రిక్ బైకుల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు.

అక్రమ నిర్మాణాలకు నోటీసులతో సరి!

- తర్వాత మళ్లీ యధావిధిగా నిర్మాణాలు
- తూతూమంత్రంగా స్పెషల్ ఆఫీసర్ల పాలన
- కందిలో చర్చనీయాంశంగా మారిన నోటీసుల వ్యవహారం



కందిలో అక్రమంగా నిర్మిస్తున్న ఓ షెడ్డు వద్ద గోడకు నోటీసులు అంటిస్తున్న పంచాయతీ సిబ్బంది

కంది, మార్చి 19: సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కందిలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. పంచాయతీ అధికారులు మాత్రం సదరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత మళ్లీ యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. నెలన్నరగా స్పెషల్ ఆఫీసర్ల పాలన అమల్లోకి వచ్చినా.. కందిలో మాత్రం అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం సెక్షన్ 113, 114 కింద జారీచేసిన అక్రమ నిర్మాణ నోటీసులు అభాసుపాలవుతున్నాయి. పంచాయతీ సిబ్బంది అక్రమ నిర్మాణాలు జరిగే చోటుకి వెళ్లి.. సదరు నిర్మాణానికి సంబంధించిన యజమానికి కాకుండా గోడలకు, బేస్‌మెంట్లను, షెడ్లకు నోటీసులు అంటించి వస్తున్నారు. మంగళవారం కూడా పంచాయతీ సిబ్బంది కంది శివారులోని లక్ష్మీనగర్ కాలనీ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న ఓ ఫంక్షన్‌హాల్‌కు, మరో షెడ్డుకు నోటీసులు ఇచ్చారు. వారు వెళ్లగానే యజమానులు నోటీసులను పక్కన పడేసి నిర్మాణాలను కొనసాగించారు. రెండేళ్ల నుంచి కందిలో ఎన్నో అక్రమ నిర్మాణాలకు, మార్బుల్‌షాపులకు, ఫంక్షన్‌హాళ్లకు, దుకాణాలకు వందలాది నోటీసులు ఇచ్చినా ఫలితం శూన్యమని చెబుతున్నారు. దీన్ని బట్టిచూస్తే కందిలో స్పెషల్ ఆఫీసర్ల పాలన తూతూ మంత్రంగా జరుగుతుందని తెలుస్తున్నది. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు మహర్దశ

- పీఎం-ఉషా కింద రూ.5 కోట్లు మంజూరు
- నిధులు మంజూరు పట్ల అధ్యాపకుల హర్షం



సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

సంగారెడ్డి అర్బన్, మార్చి 19: సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు మహర్దశ పట్టనున్నది. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్(పీఎం ఉషా-రూసా) కింద కళాశాలకు రూ.5 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్టు పీఎం-ఉషా ప్రాజెక్టు ఆఫీసర్ డా.సౌందర్య జోసెఫ్ ప్రకటించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణబాయి తెలిపారు. తెలంగాణవ్యాప్తంగా 13 డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించగా, అందులో సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ఉండడం విశేషం. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే మొత్తం గ్రాంటులో 40 శాతం నిధులు రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వనున్నది. ఈ నిధులను కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించనున్నారు. కళాశాలలో నూతన భవనాలు, ప్రహరీ నిర్మాణంతో పాటు సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి, లైబ్రరీ, లాబోరేటరీ తదితర అవసరాల నిమిత్తం ఆ నిధులు వెచ్చించనున్నారు. కేంద్ర ప్రభుత్వం కళాశాలకు పీఎం ఉషా నిధులు మంజూరు చేయడం పట్ల కళాశాల అధ్యాపకులు మంగళవారం కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.


బెల్టు, కల్లు దుకాణాలపై దాడులు



ఖేడ్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎక్సైజ్ అధికారులు

నారాయణఖేడ్, మార్చి 19: అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు, కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. మనూరు మండల పరిధిలోని బోరంచలో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న గొల్లపల్లి రాములు, బైండ్ల లక్ష్మయ్యలపై కేసు నమోదు చేసి 6.84 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు డీటీఎఫ్ సీఐ శంకర్ తెలిపారు. నిజాంపేట మండలం మునిగేపల్లిలో సాయాగౌడ్ నిర్వహిస్తున్న కల్లు దుకాణంపై దాడిచేసి, 78 లీటర్ల కల్లును ధ్వంసం చేసి, ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు హన్మంతు, అనుదీప్, సిబ్బంది అంజిరెడ్డి, శాంత పాల్గొన్నారు.

ఎక్స్‌కవేటర్ పట్టివేత



ఎక్స్‌కవేటర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

మనోహరాబాద్, మార్చి 19: అక్రమంగా మట్టి తరలిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను రెవెన్యూ సిబ్బంది మంగళవారం పట్టుకున్నారు. మండలంలోని కూచారం గ్రామ పరిధి దిల్లాయి తండా టీఎస్ఐఐసీ భూమిలోంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులు వెళ్లి దాడులు చేశారు. ఇంతలో టిప్పర్లు వెళ్లిపోగా.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎక్స్‌కవేటర్‌ను, లారీని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

బిల్లుల చెల్లింపులో జాప్యం వల్లే పురోగతి లేదు

● డీఈవో వివరణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి), మార్చి 19: 'మనఊరు-మనబడి' కార్యక్రమంలో చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల చెల్లింపులో జాప్యం వల్లే పురోగతి కనిపించడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. 'మొక్కుబడిగా' శీర్షికన ఈ నెల 15న ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు స్పందించిన ఆయన మంగళవారం వివరణ ఇచ్చారు. ఏజెన్సీలు పేర్కొన్న విధంగా 'మనఊరు-మనబడి' కార్యక్రమం పనులు త్వరలోనే పూర్తి చేస్తామని వెంకటేశ్వర్లు వివరించారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య



శ్రీకాంత్‌రెడ్డి (ఫైల్)

చేగుంట, మార్చి 19: మద్యానికి బానిసైన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మొహినుద్దీన్, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి గ్రామానికి చెందిన గౌరీగారి శ్రీకాంత్‌రెడ్డి(26), రిషిత భార్యాభర్తలు. అయితే సంవత్సరం నుంచి శ్రీకాంత్‌రెడ్డి మద్యానికి బానిసై భార్యను శారీరకంగా వేధించడంతో ఆమె రెండునెలల క్రితం ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన శ్రీకాంత్‌రెడ్డి ఇంట్లో తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్



పట్టుబడిన రేషన్ బియ్యం

శివ్వంపేట, మార్చి 19: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. మండల పరిధిలోని రెడ్యా తండా వద్ద సేకరించిన 15 క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో తరలించేందుకు సిద్ధంగా ఉంచారు. నమ్మదగిన సమాచారం, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి ఆదేశాల మేరకు ఆర్ఐలు కిషన్, సునీల్ అక్కడికి చేరుకుని ఆటోలో ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

ఆర్డీవో క్వార్టర్‌లో బోరు మోటార్ చోరీ

నర్సాపూర్, మార్చి 19: నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ ప్రాంగణంలో ఉన్న ఆర్డీవో క్వార్టర్‌లో ఉన్న బోరు మోటారు చోరీకి గురైంది. ప్రస్తుతం ఆ క్వార్టర్‌లో ఎవరూ ఉండడం లేదు. కొత్తగా ఆర్డీవోగా జయప్రకాష్‌రెడ్డి ఈ మధ్యలోనే బాధ్యతలు చేపట్టారు. కాగా పార్లమెంట్ ఎన్నికలు ఉండడంతో క్వార్టర్‌ను వినియోగించుకునేందుకు మండల రెవెన్యూ సిబ్బంది వెళ్లి చూడగా.. అక్కడున్న బోరు మోటారు కనిపించలేదు. చోరీకి గురైందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

SUPER HIT నేడే చూడండి




శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
NAVODAYA PICTURES 9505093322, 9848028739

నేడే చూడండి
SAI RAM SHANKAR'S BEST MUSICAL COMEDY AND FAMILY ENTERTAINER



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am | సినిమార్క్ - ఆర్.సి.పురం 10.30am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm | ఎంజేఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50am
PVR ఎస్ఎల్ఎన్ టెర్మినస్ - మల్లాపూర్ 1.30pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.45pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.25am
SRI VIJAYA FILMS

విజయవంతమైన 2వ వారం
YOUTHFUL ENTERTAINER



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.00,9.00 | SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | తారకరామ 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15 | గణేష్ 70 - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటపరమేశ్వర - కాచిగూడ 11.15,2.45 | BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00 | సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
దీపాలి 70ఎంఎం - సికింద్రాబాద్ 1.45,7.40 | జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | శుక్రవారం నుండి: మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.10,7.10 | సుష్మ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | విజేత 70 ఎంఎం - బోరబండ
సినీటౌన్ - మియాపూర్ 10.15,5.05 | ఆరాధన 70 ఎంఎం - తార్నాక | శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
తారకరామ 70 ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15 | ASIAN స్వప్న - కాటేదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 6.15, 9.45 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
GLOBAL CINEMAS LLP

రెబల్‌గా బరిలో ఉంటా..

● పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం

సిద్దిపేట టౌన్, మార్చి 19: ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తనకు మెదక్ ఎంపీ టికెట్‌ను ఇవ్వకుంటే రెబల్‌గా బరిలో ఉంటానని పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. మంగళవారం ఆయన సిద్దిపేటలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ టికెట్‌ను తనకు కేటాయించాలని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కుమ్మరి కులస్థులకే ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు.

వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలి

చేర్యాల, మార్చి 19 : పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ రామగల్ల పరమేశ్వర్ మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ ఎంపీ టికెట్ ఇప్పించాలని అభ్యర్థించారు. గతంలో వరంగల్ లోక్‌సభ స్థానంలో తాను రెండుసార్లు పోటీచేశానని, తనకు టికెట్ ఇస్తే తప్పక విజయం సాధిస్తానని విన్నవించారు.

కొమ్మూరికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలి

జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు మేడికుంట శ్రీనివాస్, ఎక్కలదేవి శ్రీనివాస్ కోరారు. మంగళవారం చేర్యాలలో వారు విలేకరులతో మాట్లాడారు. జనగామ నియోజకవర్గంతో పాటు భువనగిరి పార్లమెంట్ స్థానం పరిధిలోని ప్రజలతో సత్సంబంధాలు కలిగిన కొమ్మూరికి అవకాశం కల్పిస్తే తప్పక విజయం సాధిస్తారన్నారు. వారివెంట రాములుచారి, శ్రీనివాస్ ఉన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలి

● సీపీఎం నాయకులు

చేర్యాల, మార్చి 19: రైతాంగ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయస్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి సూచించారు. మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం మాట్లాడారు. కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి 16 ఏళ్ల వయసులోనే మల్లు స్వరాజ్యం ఉద్యమబాట పట్టారని, రజాకార్ల దౌర్జన్యాన్ని అడ్డుకునేందుకు రైతాంగ సాయుధ పోరాటంలో గెరిల్లా విభాగంలో కీలకంగా పనిచేసిందని పేర్కొన్నారు. సారా వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని ప్రజాసేవకే అంకితమైయ్యారన్నారు. ఆమె ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో, రాళ్లబండి నాగరాజు, అరుణ్ పాల్గొన్నారు.

● సిద్దిపేట అర్బన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తనదైన పాత్రను పోషించి భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శశిధర్ అన్నారు. మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా మంగళవారం సిద్దిపేటలో సీపీఎం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోపాలస్వామి, నాయకులు ప్రశాంత్, శిరీష, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

● దుబ్బాక: దుబ్బాకలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం మల్లు స్వరాజ్యం రెండోవర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భాస్కర్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ మల్లు స్వరాజ్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, రాజు, మల్లేశం, సాజిద్ తదితరులున్నారు.



చేర్యాలలోని పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆముదాల మల్లారెడ్డి



సిద్దిపేటలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



దుబ్బాకలో మల్లుస్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పైల్స్ బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య



శైలేందర్‌రెడ్డి (ఫైల్)

ములుగు, మార్చి 19: పైల్స్ బాధ భరించలేక ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం నాగిరెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శైలేందర్‌రెడ్డి కొంత కాలంగా పైల్స్‌తో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకున్నప్పటికీ తగ్గకపోవడంతో విరక్తి చెందాడు. సోమవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం చుట్టుపక్కల పొలాల వారు గుర్తించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ వివరించారు.

తాళాలు వేసిన ఇళ్లలో చోరీ

● 4 తులాల బంగారం, 15 తులాల వెండి, నగదు అపహరణ

తొగుట, మార్చి 19: తొగుటలో సోమవారం రాత్రి తాళాలు వేసిన ఇళ్లలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన పాగాల రాంచెంద్రారెడ్డి ఇంట్లో 3 తులాల బంగారం, 5 తులాల వెండి, రూ.5 వేల నగదు, పయ్యావుల అనిల్ ఇంట్లో తులం బంగారం, 10 తులాల వెండి, రూ.10 వేల నగదును ఎత్తుకెళ్లారు. మరో మూడిళ్లలో చోరీకి యత్నించారు. విషయం తెలుసుకున్న తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ లింగం మంగళవారం క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తొగుట ఎస్ఐ లింగం తెలిపారు.



బీరువాను పగులగొట్టి దుస్తులను చిందరవందర చేసిన దృశ్యం

రాష్ట్రయూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోవర్ధన్‌రెడ్డి

కొండపాక, మార్చి 19: మండలంలోని తిమ్మారెడ్డిపల్లికి చెందిన కూరెళ్ల గోవర్ధన్‌రెడ్డిని రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి, యువత విభాగం అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు.

పాలడైరీ గ్రామ అధ్యక్షుడి ఎన్నిక

మిరుదొడ్డి, మార్చి 19: మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం విజయపాలడైరీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ విజయపాలడైరీ అధ్యక్షుడిగా బద్దిపడగ నర్సింహ్మారెడ్డితోపాటు మరో 15మందిని పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

రామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

దూళిమిట్ట,మార్చి19: బెక్కల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల హుండీలను మంగళవారం లెక్కించారు. మొత్తం రూ.84,986లు నగదు, డిజిటల్ లావాదేవీల ద్వారా రూ.6,247లు వచ్చాయని ఆలయ ఈవో విశ్వనాథశర్మ తెలిపారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ల పరిశీలన

చేర్యాల, మార్చి 19 : జనగామ-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా, పట్టణంలో దెబ్బతిన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులను మంగళవారం చేర్యాల మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నర్సయ్య పరిశీలించారు. పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించి త్వరగా మరమ్మతులు పూర్తి చేయించాలని ఏఈ శ్రీకాంత్‌కు సూచించారు. అనంతరం మార్కెట్‌యార్డు ఆవరణలోని ట్యాంక్‌ను పరిశీలించారు. నీటిపంపింగ్ నిలిచిపోవడంపై ఆరా తీసి త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వీరభద్రస్వామి ఉత్సవాలు ప్రారంభం

రాయపోల్, మార్చి 19: రాయపోల్ మండలం వడ్డెపల్లిలో రెండు రోజులపాటు జరిగే వీరభద్రస్వామి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు మంగళవారం ఉదయం ఆలయ ప్రవేశం, విఘ్నేశ్వరపూజ, అఖండ దీపారాధన, పుణ్య హవచనం, అంకురారోపనం కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ఉమామహేశ్వరుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం భక్తులు అగ్నిగుండాలు తొక్కడం, స్వామివారి రథోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

హరితహారం మొక్కలు ఎండిపోకుండా చూడాలి

● జిల్లా పంచాయతి అధికారి దేవకీదేవి

ములుగు, మార్చి 19: మండలంలో హరితహారం కోసం పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని జిల్లా పంచాయతి అధికారి దేవకిదేవి పేర్కొన్నారు. మంగళవారం ములుగు మండలం ములుగు, లక్ష్మక్కపల్లి, చిన్నతిమ్మాయిపల్లి గ్రామాల్లో నర్సరీలు, డంపింగ్ యార్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వేసవిలో నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఎండిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట ఎంపీవో నర్సింహ్మారావు, పంచాయతీ కార్యదర్శి శాంతి ఉన్నారు.



ములుగులో నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో

గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి

మిరుదొడ్డి, మార్చి 19: గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయి అధికారులు కృషిచేయాలని మిరుదొడ్డి ఎంపీడీవో గణేష్‌రెడ్డి సూచించారు. మంగళవారం మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య, మురికి కాల్వల సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీఓ జహిరోద్దిన్, పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఫహీం తదితరులున్నారు.

నర్సరీలను సందర్శించిన ఏంపీడీవో

దూళిమిట్ట, మార్చి 19 : మండలంలోని కొండాపూర్, దుబ్బతండా గ్రామాల నర్సరీలను మంగళవారం ఏంపీడీవో రాంమోహన్ సందర్శించి వచ్చే హరితహారం కార్యక్రమం నాటికి మొక్కలను సిద్ధంగా ఉంచాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించిచారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితుల అరెస్టు



నిందితులను చూపుతున్న త్రీటౌన్ సీఐ విద్యాసాగర్

సిద్దిపేట అర్బన్, మార్చి 19: సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామంలో కొన్ని రోజుల క్రితం గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడిన అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మాండవరాజు శ్రీకాంత్, జక్కుల రాజు, మోడుదుల రాజశేఖర్ అర్ధరాత్రి సమయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

వర్గల్, మార్చి 19: ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ అధికారి జానకిరాంరెడ్డి హెచ్చరించారు. మంగళవారం వర్గల్ మండలం గౌరారం శివారు ప్రాంతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా హైదరాబాద్ వైపు ఇసుకను తరలిస్తున్న లారీని సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులు, గౌరారం పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఇసుకను అక్రమంగా రవాణ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

'ఉపాధి' కూలీ చెల్లించాలి

● వ్యకా.స జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్

కొమురవెల్లి , మార్చి 19: ఉపాధిహామీ కూలీలకు కూలీ డబ్బులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఐనాపూర్‌లో ఉపాధి హామీ పనులు జరుగతున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. పనులు ప్రారంభమై 9 వారాలు గడిచినా పనిచేసిన కూలీలకు డబ్బులు చెల్లించలేదని అన్నారు. కనీస కూలీగా రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకార్మికసంఘంజిల్లా కన్వీనర్ తేలు ఇస్తారి, సీపీఎం మండల నాయకులు వల్లంపల్లిసాయిలు, నరసవ్వ కనకయ్య పాల్గొన్నారు



అయినాపూర్‌లో కూలీలతో మాట్లాడుతున్న వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business **Smt. Keesari Shyamalatha, W/o. Hanmanth,** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. **All that the Open Plot, admeasuring 242 Sq. yards, in Survey at Meenjipeta Village and No.328/AA/2/1/1/1/1/1/1/1/1/1, Situated Grampanchayat, Wargal Mandal, Siddipet District and Bounded as follows:- NORTH : C.C. Road, SOUTH : House of Keesari Prabhakar, EAST : C.C. Road, WEST: Open Place of Keesari Ashok** towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/K/10/1, Balaji Enclave Extn. East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9848104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Gajwel Branch, Siddipet Dist is dealing with financing business in the course of business **Sri. Laxmolla Karthik, S/o. Mallesh,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. **All that the Plot No.348, in Survey No.55, 68, 78, 79, 80, admeasuring 250 Sq.yards, Situated at Sub Block-I of R & R Colony Sangapur Village, under Gajwel-Prgenapur Municipality, Gajwel Mandal, Siddipet District and Bounded as follows: NORTH: Road, SOUTH: Plot No.347, EAST : Road, WEST: 10, Plot No.332** towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/K/10/1, Balaji Enclave Extn. East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9848104019

బహిరంగ ప్రకటన

[illegible]

ఇట్లు వం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849391558

బహిరంగ ప్రకటన

[illegible]

ఇట్లు వం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849391558

తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నంగునూరు తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

నంగునూరు, మార్చి 19: నంగునూరు తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి, తహసీల్దార్‌కు లాగిన్‌లో ఏ ఆప్షన్స్ ఇచ్చారో పరిశీలించారు. దరఖాస్తుల పెండింగ్ వివరాలను తహసీల్దార్ అనిల్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా అంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

చెరువును పరిశీలించిన మునిసిపల్ కమిషనర్

గజ్వేల్, మార్చి 19: గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువును గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్య మంగళవారం పరిశీలించారు. పాండవుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై జరిగిన అభివృద్ధి పనుల గురించి మునిసిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వందశాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలి

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను వసూళ్లను వందశాతం పూర్తి చేయాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్య సూచించారు. గజ్వేల్ మునిసిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను వసూళ్లపై వార్డు ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఇంటి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.



గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువును పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్

అమ్మ ఆదర్శ మహిళా కమిటీల ఏర్పాటు



శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు

దౌల్తాబాద్,మార్చి19: మండల పరిధిలోని గాజులపల్లి, శేరిపల్లిబందారం గ్రామాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ గాజులపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలిగా బొయిని సుగుణ, కన్వీనర్‌గా త్యాగరాజు, శేరిపల్లిబందారం పాఠశాల అధ్యక్షురాలిగా సంద సుజత, కన్వీనర్‌గా విష్ణువర్ధన్ రెడ్డిని నియమించారు.

బీజేపీ ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి నియామకం

రాయపోల్, మార్చి 19: మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎస్సీ మోర్చా ఇన్‌చార్జిగా రాయపోల్ మండలం బేగంపేటకు చెందిన మంకిడి స్వామిని అధిష్ఠానం నియమించింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు, బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపాడు.

ఎంపీవోపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● ఎంపీడీవో రాంమోహన్



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న మద్దూరు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

మద్దూరు, మార్చి 19: నాగర్‌కర్నూలు జిల్లా కోడేరు మండల ఎంపీవో శ్రావణ్‌కుమార్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మద్దూరు ఎంపీడీవో రాంమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం దాడికి నిరసనగా భోజన విరామ సమయంలో సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో ఖాజామొయినుద్దీన్, ఈసీ పర్శరాములుతో పాటు పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేటకు చేరిన మహా పాదయాత్ర

సిద్దిపేట టౌన్, మార్చి19: ఆది జగద్గురు రేణుక ఆచార్య జయంతి సందర్భంగా సద్గురు మహాదేవ్ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్ర మంగళవారం సిద్దిపేటకు చేరుకుంది. కామారెడ్డి జిల్లా గుడిమెట్ నుంచి యాదాద్రి జిల్లా కొలనుపాక వరకు ఈ మహా పాదయాత్ర కొనసాగనున్నది. ఈ మేరకు వీరశైవ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని శ్రీ పార్థీవ కోటిలింగాల దేవస్థానంలో స్వామిజీకి అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగ బలిజ సమాజం సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆకుల భద్రప్ప, జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్, పట్టణ గౌరవ అధ్యక్షుడు నరుకుల్ల శివప్ప, పట్టణ అధ్యక్షుడు బావుపల్లి యాదగిరి, నాయకులు అనుముల మల్లేశం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

హుస్నాబాద్ టౌన్, మార్చి 19: పట్టణంలోని సిద్దేశ్వర గుట్టపై ఉన్న అయ్యప్పస్వామి ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల వెంకట్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బొలిశెట్టి సుధాకర్, అయిలేని శంకర్‌రెడ్డి, అర్చకులు పోలోజు భానుమూర్తి, వాల నవీన్ తదితరులున్నారు.

నార్సింగిలో భద్రతాబలగాల ఫ్లాగ్‌మార్చ్

చేగుంట, మార్చి 19: నార్సింగి మండల కేంద్రంలో రామాయంపేట సీఐ వెంకటేశ్, నార్సింగ్ ఎస్ఐ అహ్మద్ మొయినొద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం నార్సింగి పట్టణంలోని పలు వీధుల్లో కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

నర్మెట్ట హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డే లో విద్యార్థులు

నంగునూరు, మార్చి 19: నంగునూరు మండలం నర్మెట్ట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గొట్టిపర్తి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు దేశ్‌పాండే ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అంద చేశారు. కార్యక్రమంలో ఎస్ఐవీ క్లస్టర్ పరిశీలకుడు సంతోష్ కుమార్, శిల్ప, చంద్రకళ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపేందర్‌రెడ్డి, గణపతి,కనకయ్య, ఆనంద్‌రెడ్డి, గఫూర్, లలిత, రాజ్‌కుమార్, గంధమల్ల యాదగిరి, రవళి, భానుప్రసాద్, రుక్మిణి, మానస విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు విద్యార్థులు దృష్టి సారించాలి



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న గోపాల సుదర్శనం

గజ్వేల్, మార్చి 19: పరిశోధనల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీవీ ఉమాశశి అన్నారు. పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బీకాం విద్యార్థులకు ప్రాజెక్టుల నివేదిక తయారీపై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి గోపాల సుదర్శనం మాట్లాడారు. డిగ్రీ స్థాయిలో ప్రాజెక్టుల తయారీ ఒక ముఖ్య విషయంగా ఉండడం విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణకు ఎంతో ఉపయుక్తమని చెప్పారు. ఒక అంశాన్ని లోతుగా అధ్యయనం చేయడం, సూక్ష్మ పరిశీలన, పరిశోధన దృక్పథం అలవర్చుకోవడం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సమస్యలను శాస్త్రీయంగా విశ్లేషించడం, వాటికి పరిష్కారాలను అన్వేషించడం లాంటి అనేకమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు అనుభవజ్ఞులైన ఆచార్యుల పర్యవేక్షణలో ఈ నివేదికలను తయారు చేస్తారని, భవిష్యత్‌లో మరిన్ని నిర్మాణాత్మకమైన పరిశోధనలను చేపట్టుటకు ఇవి ఆధారంగా ఉంటాయన్నారు. ప్రాజెక్టుల తయారీ అనేది 6వ సెమిస్టర్‌లో నాలుగు క్రెడిట్లతో కూడిన తప్పనిసరిగా చదువాల్సిన విషయమని, భవిష్యత్‌లో ఉద్యోగాల ఇంటర్వ్యూలలో ప్రాజెక్టుల ఆధారిత మదింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి ఏ.బాలచంద్రం, అధ్యాపకులు సరోజన, నరేశ్‌కుమార్, 250మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రకారుడు అన్నవరం శ్రీనివాస్‌కు పురస్కారం

హుస్నాబాద్, మార్చి 19: హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామానికి చెందిన చిత్రకారుడు అన్నవరం శ్రీనివాస్‌కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ బట్టు రమేశ్ శ్రీనివాస్‌కు లేఖ రాశారు. శ్రీనివాస్ కవులు, రచయితలకు చెందిన దాదాపు 500లకు పైగా పుస్తకాలకు కవర్ పేజీ బొమ్మలు గీశారు. శ్రీనివాస్‌కు ఇప్పటి వరకు పీటీ రెడ్డి అవార్డు, రైటర్స్ కార్నర్ ఇంటర్నేషనల్ అవార్డు, బీఏస్ రాములు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి. శ్రీనివాస్‌కు పురస్కారం రావడం పట్ల పలువురు అభినందించారు.

పోటీ పరీక్షలకు ఆసరాగా పౌరపఠన మందిరం

● హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

నారాయణరావుపేట, మార్చి19: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరసగా ప్రకటిస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్లకు పౌరపఠన మందిరం ఎంతగానో ఉపయోగపడుతున్నది. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో ప్రభుత్వం తరఫున గ్రంథాలయ సంస్థ పౌరపఠన మందిరాన్ని ఏర్పాటు చేసింది. ఉద్యోగ సాధనకు అవసరమయ్యే పుస్తకాల కోసం పౌరపఠన మందిరాన్ని ఆశ్రయిస్తున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పౌరపఠన మందిరం అభ్యర్థులకు ఆసరాగా నిలుస్తున్నది. పట్టణంలో ఉన్న గ్రంథాలయాలను అసరగా తీసుకుని గ్రామాల్లో పౌరపఠన మందిరం ఏర్పాటు చేయడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణకు నెలకు రూ.2వేలు

పౌరపఠన మందిరం నిర్వహణకు గ్రంథాలయ సంస్థ ప్రతీ నెల రూ.2 వేలు కేటాయిస్తున్నది. ఇందులో రూ.వెయ్యి వివిధ రకాల దిన పత్రికలకు, మరో రూ.వెయ్యి పౌరపఠన మందిర నిర్వాహకుడికి వేతనంగా అందిస్తారు. మండల కేంద్రాలకు దూరంగా ఉన్న గ్రామాల్లో జనాభా, విద్యావంతులు, పాఠకుల సంఖ్య ఆధారంగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగిస్తారు. ఈ కేంద్రాలకు పుస్తకాలను జిల్లా, మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల నుంచి అందిస్తున్నారు. పాఠకుల అభిరుచి మేరకు పుస్తకాలను కొనుగోలు చేసి సమకూర్చుతున్నారు.



గ్రామ పంచాయతి కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన పౌరపఠన మందిరం

పౌరపఠన మందిర రావడం సంతోషం



మా గ్రామానికి పౌరపఠన మందిరం రావడం చాలా సంతోషంగా ఉంది. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే ఇదివరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గ్రంథాలయానికి వెళ్లే వాళ్లం. ఇప్పుడు గ్రామాల్లోనే పౌరపఠన మందిరం ఏర్పాటు చేయడం వల్ల చాలా సౌకర్యవంతంగా ఉంది. గ్రామంలోని నిరుద్యోగ యువతకు పౌరపఠన మందిరం ఏంతగానో ఉపయోగపడుతుంది.

- బిక్షపతి, నారాయణరావు పేట